నిజాయితీ వుండడం నిజాయితీ కోసమే! దాన్ని లాభనష్టాల లెక్కల్లో చూసి వ్యాపారపు పెట్టుబడిగా వాడుకుంటే, నష్టమే తేలుతుంది.




మధ్యాహ్నం ఒంటిగంటయింది. ఆఫీసులో తోటి గుమస్తాలందరితో "ఇక అస్త్ర సన్యాసం చెయ్యండోయ్" అని ఒకరంకె వేశాడు అప్పారావు. పెన్నులు మూసుకొని, ఫైల్సు సద్దుకొని లంచి తీసుకోవటానికి అప్పారావుతోపాటు శ్యామశాస్త్రి. సుబ్బారావు. కుటుంబరావు తదితరులందరూ బయల్దేరారు.

ఆ హోటల్ వాళ్ళకి చిరపరిచితమే! అంత పెద్ద హోటల్ కాకపోయినా ఆఫీసుకి దగ్గరగా వుంది కాబట్టి అక్కడికే వెళ్తారు అందరూ టిఫిన్ కాఫీ కార్యక్రమం అయిన తర్వాత సర్వర్ సర్వ

రావు బిలు అప్పారావు చేతికిచ్చాడు. వాళ్ళు ఉన్నదానిని మనసులో లెక్క కట్టుకొని చూసుకునేటప్పటికి రూపాయి పావలా బిల్లు తక్కువ పడినట్లు తోచింది అప్పారావుకి. ఆ సంగతే మిత్ర బృందానికి నివేదించాడు మెల్లిగా. అందరూ అతనితో ఏకీభవించారు.

"మరి సర్వారావుని పిలిచి సరిగ్గా బిల్లు వేయించమంటావా?" కమిటీని అడిగాడు అప్పారావు కొంచెం దౌర్జన్యంతో.

"ఆఁ ఎందుకూ ఈ సంగతి ప్రొప్రయిటర్‌కి తెలిస్తే అతన్ని నానా కేకలేస్తాడు. మనవల్ల మరో ప్రాణికి అన్యాయం జరగటం మా కిష్టంలేదు. అదేదో మనమే ఎక్జిస్ చేసుకుంటే పోలా" అని కమిటీ సిఫార్సు చేసింది.

అప్పారావుకి కూడా ఇది సమంజసంగానే తోచింది. గబగబా అదే బిల్లు చెల్లించి బైటపడ్డారు.

సిగరెట్లు తాగుతూ, కళ్ళలు నములుతూ మళ్ళీ ఆఫీసుకెళ్ళి సీట్లల్లో కూలబడ్డారు.

* * *

ఆ రోజు ఆదివారం. ఆదివారమంటే అప్పారావుకి ఎంతో యిష్టం. ఆ రోజు ప్రొద్దున్నే మెలకువ వచ్చినా ఎనిమిది గంటలదాకా పక్క మీదనుంచి లేవడు. రోజూ జరిగే కార్యక్రమాలకి భిన్నంగా ఆ రోజు జరిగి తీరవలసిందే. తొమ్మిది గంటలయేటప్పటికి రెండుసార్లు కాఫీ సేవనం ముగించి తెలుగు పేపరు కొనుక్కోటానికి దగ్గర సెంటర్లోకి వెళ్ళి వస్తాడు. పేపరుని అడ్వర్‌టైజ్‌మెంటతో సహా చదివేసి దాదాపు పదకొండు గంటలకి స్నానాదికాలు పూర్తి చేసుకొని భోజనం చేసేటప్పటికి రేడియోలో పీతాంబరం. చిన్నక్క మొదలైన వాళ్ళంతా వచ్చేస్తారు. ఆ తరువాత వీలుంటే మాట్నీకో, ఫస్టుషోకో ఒక్కడో, కొండొకచో భార్యాసమేతోనో వెళ్ళిరావటం రివాజు. ఇదేవీ కాకపోతే సుబ్బారావింటోనో, శ్యామశాస్త్రి ఇంట్లోనో చతుర్ముఖ పారాయణ మారంభించి అర్ధరాత్రికో వీలుంటే సోమవారం ప్రొద్దున్నో నిజగృహానికి చేరటం ఆచారం.

ఈ ఆదివారం కూడా యథావిధిగా పేపరు కొనుక్కొని ఇంట్లోకి వచ్చి ఈజీ ఛైర్లో వాలి "కాఫీ" అని వంటింటి వైపు అరచి పేపరు మడత విప్పాడు. ఆశ్చర్యం రెండు పేపర్లున్నాయి. అయ్యో పాపం! ఆ కొట్టువాడికి నలభై పైసలు దండగే. ఇప్పుడెలా? వాడికొట్టుకి వెళ్ళి రెండో పేపరు ఇవ్వాలని అనిపించినా అంతరాత్మ అందుకు ససేమిరా వప్పుకోలేదు. ఆమధ్య ఆ కొట్టతను తనతో ఘర్షణపడ్డ సంగతి గుర్తుకొచ్చింది. వాడికంతే కావాలి అని అనుకొని ఒక పేపరు మడత విప్పకుండానే పాత పేపర్ల మీదకి గిరాటు వేశాడు.

* * *

ఆ రోజు శుక్రవారం. ప్రొద్దున్నే ఆఫీసుకి బయల్దేరుతుంటే టెలిగ్రాం వచ్చింది అప్పారావు చెల్లెల్ని చూడటానికి పెళ్ళివారు వస్తున్నారని. వాళ్ళు మధ్యాహ్నం రెండు గంటలకి టాక్సీలో వాళ్ళ ఊరునుంచి వస్తున్నారుట.

అప్పారావు చెల్లెలు పి. యు సి ఫెయి

## నా యెదుట రాత్రి

నా యెదుట నల్లని రాత్రి
ఉడవని గుడ్డి అద్దంలా.
నన్ను నేను చూసుకున్నాను
చూపులు కోల్పోయిన శబ్దంలా.

మూలుతున్నది ముసలి చీకటి
పొగమంచులో గొంతుబంటిగా గడిచి
అమాంతంగా హత్యచేశాను జాలిని
అంటిగా వుంటుంది దౌర్బల్యాలకని.

కాచుకుంటున్నాను గాయాలను
సరసంగా మండే నిట్టూర్పులతో.
సిద్ధమవుతున్నాను రేపటికి
చేదుకుంటున్న సడి గాడ్పులతో.

చీకటీ వెలుగూ జీవితం మృత్యువూ
నా కళ్ళలో ఆడుకుంటాయి నిత్యమూ.
ఇంతటి ఒరిపిడిలో ఏం చేస్తుంటాను
మృతిలేని ఆశకు శ్రుతి చేస్తుంటాను.

—డాక్టరు సి. నారాయణరెడ్డి




మార్పు మార్పు!
కావాలి జనంలో మార్పు
అలా చెప్తే నాలో మా
కావాలి అతిపెద్ద మార్పు!


అభినందనలు



యద్దనపూడి సులోచనారాణి
పుస్తకోత్సవంలో పాల్గొన్న
సాహితీ ప్రియులందరికీ
మా అభినందనలు!

గౌరవనీయ న్యాయమూర్తి
శ్రీమతి అమరేశ్వరి గారి
సమక్షాన శ్రీమతి యద్దనపూడి
సులోచనా రాణి గారు తీసిన
లక్కీ నంబర్ల వివరాలు:

మొదటి బహుమతి రూ. 500/-
నెంబరు: 4948 *
రెండవ బహుమతి రూ. 300/-
నెంబరు: 5441 *
మూడవ బహుమతి రూ. 200/-
నెంబరు: 2552 *

20 అదనపు బహుమతులు
రూ. 50/- చొప్పున...

8389 · 1949 · 3735 · 5974
9061 · 6590 · 7236 · 3280
4714 · 6399 · 9002 · 6057
4185 · 9187 · 8134 · 1428
1143 · 5401 · 9110 · 5033

విజేతలు తమ కూపనును Regd. post లో పంపితే వారి పారితోషికం వెంటనే పంపుతాము.

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
రాష్ట్రపతిరోడ్. సికింద్రాబాద్-3.




లయింది. పేరు మంగతాయారు. వయసు ఇరవై సంవత్సరాలు. తల్లీ తండ్రీ పల్లెటూర్లో వుంటారు. అన్నగారి దగ్గరే వుంటోంది. అప్పుడప్పుడూ వదినగారికి వంటలోనూ, ఇంటి పనులలోనూ సహాయం చేస్తూ ఎప్పుడూ నవలా సాహిత్యాన్ని కాచి వడపోస్తుంటుంది.

అప్పారావు వాళ్ళ ఆఫీసరుకి ఫోన్ చేశాడు అర్జంటుగా జ్వరం వచ్చిందని. కదలలేక పోతున్నానని. ఏ మూడ్‌లో వున్నాడో ఆ "మూడుసు" వెంటనే ఒప్పేసుకొని రేపు మాత్రం తప్పకుండా రాకపోతే రెండురోజుల జీతం కట్ చేస్తానని వార్నింగిచ్చాడు.

ఫోన్ చేసి ఇంటికొచ్చేసరికి భార్యామణి బజారునుంచి తీసుకొని రావాల్సిన లిస్టు చేతికిచ్చింది. ఏ మైసూరుపాకో, కోవా బిళ్ళలు గానీ ఒక కిలో, మిక్చరు, ఒక అరకిలో, గారెలు మూడు రూపాయలవి తెమ్మని హుకుం జారీచేసింది.

వెంటనే పంచకళ్యాణీ ఎక్కి-అన్నట్టు పంచకల్యాణీ అంటే గుర్రం అనుకునేరు పాతికేళ్ళ క్రిందట కొన్న ఫారెన్ ర్యాలీ సైకిల్. అప్పారావు దానికి పెట్టుకొన్న ముద్దుపేరు అది. బజారునుంచి అన్నీ తెచ్చాడు.

"ఇదేవిటండీ మూడు రూపాయల గారెలు తెమ్మంటే ఆరు గారెలు తెచ్చారు. ఎవరికి చాలుతుందండీ. మీ పొదుపు మండినట్టే వుంది.

కళ్ళు తిరిగాయి అప్పారావుకి.

"అదేమిటే నేను మూడు రూపాయలు ఇచ్చానే వాడికి. దొంగవెధవ! ఉండు వాడిపని తేలుస్తాను" అంటూ మళ్ళీ సైకిల్ ఎక్కబోతుంటే కారు హారన్ వినపడింది.

"అరెరే.... వాళ్ళు వచ్చేశారు! ఈ తతంగం అయిపోయిన తర్వాత వాడి పని తేలుస్తాను!!" అని వాళ్ళను లోపలికి ఆహ్వానించాడు.

పెళ్ళి చూపుల కార్యక్రమం ముగిసింది. అమ్మాయి వాళ్ళకి నచ్చినట్టే కనపడింది. ఏ సంగతీ తరువాత వుత్తరం రాస్తామని చెప్పి వెళ్ళిపోయారు.

వాళ్ళు వెళ్ళిన వెంటనే హోటల్‌కి వెళ్ళాడు ధర్మయుద్ధం చెయ్యటానికని!

"ఏవిటయ్యా? మూడు రూపాయల గారెలిమ్మంటే రూపాయన్నరవే ఇచ్చావు పార్సిల్లో! ఏవిటీ కథ" అప్పారావు అడిగాడు.

"అదేమిటీ? అలా ఎప్పుడూ జరగదే మా హోటల్లో! ఎవర్రా ఇందాక పార్సిల్ కట్టింది?" అంటూ కేకేశాడు ప్రొప్రయిటరు గణపతిరావు.

"ఏరా ఎన్ని గారెలు కట్టావు అప్పారావుగారికి?"

"పన్నెండండీ!"

"చూశారా! మా హోటల్లో అటువంటి పొరపాట్లు ఎప్పుడూ జరగవండీ!"

"అయితే నేను అబద్ధం చెపుతానటయ్యా? ముష్టి మూడు రూపాయల కోసం??" కన్నెర్ర చేశాడు అప్పారావు.

"అయితే మేము మాత్రం అబద్ధాలు ఆడతామటండీ? ఇలాంటి రిమార్కు మా హోటల్‌కి ఇంతవరకు రాలేదు ఎప్పుడూ. ఇప్పుడు మీరు చేస్తున్నారు గానీ.... పోనీ ఆ పొట్లం తీసుకురండీ చూద్దాం!!"

"ఇంకెక్కడిది.... అంతా తినేశాం"

"మరిట్లా మాట్లాడితే ఎలాగండీ? ఇచ్చిన సర్వర్ అలా చెపుతున్నాడు. మీరు ఇలా అంటున్నారు.. రోజుకి వందల రూపాయల మీద వ్యాపారం చేసే వాళ్ళం. ఇలా మీ దగ్గర రూపాయికీ, అర్ధరూపాయికీ కక్కుర్తి పడతామటండీ అప్పారావుగారూ?" అన్నాడు ప్రొప్రయిటర్ గణపతిరావు.

మిగిలిన కష్టమర్లవంక ఆశగా చూశాడు అప్పారావు. అందరూ టిఫిన్లూ కాఫీలు సేవిస్తూ ఈ చోద్యం చూస్తున్నారు కానీ అప్పారావుకి వకాల్తాకు ఎవరూ రాలేదు.

సరే యింక చేసేదిలేక తిరుగుముఖం పట్టాడు. అతని మస్తిష్కంలో లంచి టైములో తీసుకున్న తప్పుడు హోటల్ బిల్లుగాని, ఒకే రేటుకి రెండు న్యూస్ పేపర్లుకానీ గుర్తుకి రాలేదు. కానీ ఇవాళ్టి నష్టంమీద చాలా ఆలోచించి తానెంతో అసమర్థుడిననుకున్నాడు.

* * *

ఆ రోజు ఆదివారం. అప్పారావు రైల్వే స్టేషన్‌కి వెళ్ళాడు. ఒక స్నేహితునికి ట్రాన్స్‌ఫర్ వచ్చి మద్రాసు వెళ్తుంటే టికెట్ బుకింగ్ కౌంటర్ దగ్గర కెళ్ళి ఐదు రూపాయల నోటిచ్చి "ఒక ప్లాట్‌ఫారం" అన్నాడు. ఆ క్లర్కు ప్లాట్‌ఫారం టికెట్ తోపాటు తిరిగి అయిదు రూపాయల నోటుతోపాటు మరో నాలుగు రూపాయల నోట్లు ఒక అర్ధరూపాయ బిళ్ళ ఇచ్చాడు. అప్పారావుకి అతను చేసిన పొరపాటు అర్థం అయింది వెంటనే. కానీ ఇదివరకు లాగా "హుందాగా" అక్కడినుంచి వెళ్ళిపోకుండా తిరిగి అతనికి ఆ అయిదు రూపాయల నోటిచ్చి స్టేషన్ లోపలికి వెళ్ళాడు. ★

నెలకు రు. 1,000/-
సంపాదించండి

డ్రాయింగ్ మరియు పెయింటింగ్ గైడ్

నైపుణ్యంగల, వాస్తవికమైన చిత్రలేఖనము నకూ డిజైనింగ్, స్టెన్సిల్, జ్ఞాపక చిహ్నాలు వగైరాలకు మరియు కలర్ స్కీమ్‌తో పెయింటింగ్‌కొరకు అవసరమైన పుస్తకం. ధర రు. 10/- పోస్టేజి 1-50 అడ్వాన్సుగా. ఎలక్ట్రిక్ గైడ్ 10/- 300 కుటీర పరిశ్రమల గైడ్ 15/- రేడియో గైడ్ 10/-.

LAXMI BOOK CORNER (M.C)
Aligarh-36.